



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 07-05-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 196 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు పెట్టుబడులు

### వైఎస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో సీఎం జగన్ కీలక ఆదేశాలు..
### వ్యవసాయ శాఖపై వైఎస్ జగన్ సమీక్ష



తాడేపల్లి (విజయభాను న్యూస్) : వ్యవసాయ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రైతు భరోసా, రైతులకు పంట బీమా చెల్లింపు, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ ఉపకరణాల పంపిణీ, ఖరీఫ్ సన్నద్ధత, కిసాన్ డ్రోన్లు, మిల్లెట్ పాలసీ, పంట మార్పిడి తదితర అంశాలపై సీఎం సమగ్ర సమీక్ష జరిపారు. మే 16న రైతు భరోసా, జూన్ 15 లోగా రైతులకు పంట బీమా పరిహారం. అదే నెలలో 3వేల ట్రాక్టర్లు సహా, 4014 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ చేయనున్నారు. 402 హార్వెస్టర్లను కూడా కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లకు ప్రభుత్వం ఇస్తోంది. రైతు భరోసా కేంద్రాలు ఎఫ్ఏఓ చాంఫియన్ అవార్డుకు ఎంపికైన నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులను సీఎం అభినందించారు. తోట బడి కార్యక్రమంలో మామిడి, అరటిపై కరదీపికను సీఎం విడుదల చేశారు. బ్యాంబు ట్రీ (వెదురు) బై ప్రొడక్ట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మే 16న రైతు భరోసా, జూన్ 15లోగా పంట బీమా పరిహారం చెల్లింపు, ఖరీఫ్ సీజన్ నాటికి రైతుల చేతిలో పెట్టబడులు పెట్టేలా కార్యాచరణ ఉండాలి. మే 16న రైతు భరోసా ఇవ్వాలి, జూన్ 15 లోగా రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి, దీనివల్ల ఖరీఫ్ సీజన్ నాటికి రైతుల చేతిలో పెట్టుబడులు పెట్టినట్టు అవుతుంది, వారికి చాలా వరకు ఉపయోగపడుతుంది. జూన్ మొదటివారంలోనే రైతులకు 3వేల ట్రాక్టర్లతో కలిపి 4014 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో వ్యవసాయ ఉపకరణాలు పంపిణీ 402 హార్వెస్టర్లను కూడా కమ్యూనిటీ హైరింగ్‌సెంటర్లకు ఇస్తున్న ప్రభుత్వం, అలాగే మే 11న మత్స్యకార భరోసా

#### ఇ- క్రాపింగ్ చాలా ముఖ్యమైనది:

ఆర్బీకే, ఇ-క్రాపింగ్ అన్నవి చాలా ముఖ్యమైన అంశాలు, గ్రామస్థాయిలో ఆర్బీకేల కార్యకలాపాలు, ఇ- క్రాపింగ్ ఈ రెండు అంశాలూ మిళితం కావాలి, ఆర్బీకేల ద్వారా కార్యకలాపాలు సమగ్రంగా ఉండాలి. ఆర్బీకే కార్యకలాపాలు సమర్థవంతంగా, పారదర్శకంగా ఉండాలి, సోషల్ ఆడిట్ కూడా సక్రమంగా నిర్వహించి రైతులకు పథకాలు వర్తింపు చేయాలి, పంటల బీమా దగ్గర నుంచి ప్రతి పథకానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ఆర్బీకేల్లో

తరువాయి 2లో..

## జాబ్ మేళా నిరంతర ప్రక్రియ

### - ఎంపీ విజయసాయిరెడ్డి



గుంటూరు (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు యువతకు అండగా నిలవాలని జాబ్ మేళాకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. మూడు దశల్లో ఈ జాబ్ మేళా చేపట్టామని, తిరుపతి, వైజాగ్ తర్వాత నాగార్జున యూనివర్సిటీలో రేపు, ఎల్లుండి(శని,ఆది) జాబ్ మేళా నిర్వహిస్తున్నాం. తిరుపతి, వైజాగ్ జాబ్ మేళా ల్లో 30,473 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని పేర్కొన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీలో 208 కంపెనీలో జాబ్ మేళాలో పాల్గొన్నాయి. 210 కంపెనీలు నాగార్జున యూనివర్సిటీ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయి. 26289 ఉద్యోగాలు ఖాళీలున్నట్లు ఇప్పటికే కంపెనీలు ప్రకటించాయి. 97000 మంది ఈ జాబ్ మేళా కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడు జాబ్ మేళాల ద్వారా యాభై వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించాం. జాబ్ మేళా నిరంతర ప్రక్రియ అని, ఉద్యోగం రానివాళ్లు బాధపడాల్సిన అవసరం లేదని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ ఇస్తామని" ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.



## శిశు గృహ నిత్యం పిల్లలను జాగ్రత్తగా సంరక్షించాలి

### ప్రత్యేక దత్తత సంస్థ (శిశు గృహ)ను సందర్శించిన మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శిశు గృహ నిత్యం పిల్లలను జాగ్రత్తగా సంరక్షించవలసిన ఆవశ్యకత ఉందని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ అన్నారు. శుక్రవారం మర్రిపాలెంలోని ప్రత్యేక దత్తత సంస్థ ను (శిశు గృహ) మంత్రి సందర్శించారు. అనంతరం అక్కడి సిబ్బంది వివరాలు మరియు వివిధ రికార్డులను పరిశీలించారు. శిశు గృహ లోని మౌళిక వసతులు, పిల్లలు కోసం నిర్వాహకులు అందిస్తున్న వివిధ సేవలకు సంభందించిన అంశాలపై ఆరా తీశారు. అనంతరం మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ శిశు గృహ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన ఆవశ్యకత గురించి ఆదేశాలు జారీచేసినట్టు చెప్పారు. ఇటీవల శిశు గృహ నుండి తప్పిపోయిన ముగ్గురు పిల్లల సంఘటనల లాంటివి రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కె జి హెచ్ లోని ఒన్ స్టాఫ్ సెంటర్ ను సందర్శించారు. అక్కడి సిబ్బంది నుండి ఈ ఏడాది ఆసుపత్రిలో చేరిన వివిధ

తరువాయి 2లో..



### టెన్త్ పరీక్షలు నిర్వహించలేని జగన్..
## మూడు రాజధానులు కడతారా?



కాకినాడ (విజయభాను న్యూస్) : రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికే సీఎం జగన్ కంకణం కట్టుకున్నారని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. తమపై కేసులు పెడితే భయపడమని.. ప్రజాసమస్యలపై పోరాడుతామని చెప్పారు. రాష్ట్ర పరిస్థితి చూసి బాధ, ఆవేదన కలుగుతున్నాయన్నారు. కాకినాడ లో తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల తెదేపా కార్యకర్తలతో నిర్వహించిన సమా వేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రప్రదేశ్' అని ఆయన పిలుపునిచ్చారు.

"నిన్న ముగ్గురు ఆడబిడ్డలపై అత్యాచారం జరిగింది. హోంశాఖ మంత్రి తల్లుల పెంపకంపై మాట్లాడటం సిగ్గుచేటు. సజ్జల రాసిన స్టేట్‌మెంట్లను ఆమె చదువుతున్నారు. రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవడానికి అందరూ ఉద్యమించాలి. నేను ఐటీ ఉద్యోగాలు ఇచ్చి రూ.కోట్లు సంపాదించే అవకాశం కల్పిస్తే.. జగన్ వాలంటీరు ఉద్యోగాలు ఇచ్చి రూ.5వేలు పడేస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను జగన్ అంధకారం చేస్తున్నారు. కరెంట్ బిల్లులను 40 శాతం పెంచారు. కరెంట్ రాదు కానీ.. బిల్లులు మాత్రం బాదుడే బాదుడు. జంగారెడ్డి గూడెం సారా మరణాలు సహజ మరణాలంటూ కొట్టిపారేశారు.

#### నాకు సీఎం పదవి కొత్త కాదు..

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. పదో తరగతి పరీక్షలను నిర్వహించలేని సీఎం.. 3 రాజధానులు

తరువాయి 2లో..

## పెండింగ్ కేసులు త్వరితగతిన దర్యాప్తు చేయండి

### - ఎంవీపీ పోలీస్ స్టేషన్ లో సిపి శ్రీకాంత్ ఆకస్మిక తనిఖీలు



ఎంవీపీ కాలనీ (విజయభాను న్యూస్) : విశాఖ సిటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ శుక్రవారం ఉదయం 10-20 గంటలకు ఎంవిపి పోలీస్ స్టేషన్ ను ఆకస్మాత్తుగా సందర్శించి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన కొన్ని ముఖ్య మైన రికార్డ్స్, ఎక్కువ కాలం దర్యాప్తులో ఉన్న కేసులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేర తీవ్రత ఎక్కువ గా వున్నా కేసుల దర్యాప్తు తీరును పరిసీలించినారు, సదరు కేసుల దర్యాప్తులలో

తరువాయి 6లో..



# మేయర్ స్వంత నిధులతో కౌన్సిల్ సభ్యులకు సింహాచలం అప్పన్న దర్శనం

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖలో సింహాచలం చందనోత్సవం పర్వదినాన "మే, 3వ" తేదీన జరిగిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి నిజరూప దర్శనం నిమిత్తమై, జివిఎంసి కౌన్సిల్ సభ్యులకు దర్శనం టికెట్ల కొరకు నగర మేయర్ గా నా స్వంత నిధులతో చెల్లించడమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ విషయమై మేయర్ మాట్లాడుతూ, అప్పన్న స్వామి వారి నిజరూప దర్శనానికి శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఎటువంటి ఉచిత పాసులను ఏర్పాటు చేయడం లేదని తెలిపిందన్నారు. జివిఎంసి కౌన్సిల్ సభ్యుల వివిఐపి దర్శనం కొరకు టికెట్లను కొనుగోలు నిమిత్తమై జివిఎంసి నుండి అతిథి సత్కారాల పద్దు కింద తిరిగి మరలా అద్దెపద్దుకు చెల్లించే ప్రక్రియ జరుపుటకు నిర్ణయిస్తూ వివిఐపి దర్శనం టికెట్లను కొనుగోలు చేయడమైనదన్నారు. ఈ విషయమై జివిఎంసి నిధుల నుండి కౌన్సిల్ సభ్యులకు దర్శనం ఏర్పాట్లు చేసి నిధులు దుర్వినియోగం జరిగినవని పలు దిన పత్రికలు ప్రచురించుట జరిగిందన్నారు. జివిఎంసి నిధులు దుర్వినియోగం జరుగలేదని గ్రహించాలన్నారు. జివిఎంసి కౌన్సిల్ సభ్యులకు అరుదైన నిజరూప దర్శనం చేసుకునే ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గా నేను ముందస్తుగా నిర్ణయించుకున్నానన్నారు. దేవస్థానం ఉచిత వివిఐపి పాసులను విడుదల కొరకు ప్రయత్నించగా, జిల్లా కలక్టర్ వారి ఉత్తర్వుల మేరకు వివిఐపి లకు కూడా దర్శనం టికెట్లను కొనుగోలు చేయాలని దేవస్థానం వారు తెలిపారన్నారు. సమయాభావం వలన జివిఎంసి నుండి అతిథి సత్కారాల పద్దు కింద కౌన్సిల్ సభ్యులకు దర్శనం టికెట్ల కొరకు 2 లక్షల 88 వేల రూపాయలను డిమేండ్ డ్రాఫ్ట్ రూపంలో దేవస్థానం వారికి చెల్లించడమైనదన్నారు. ముందస్తుగా నేను తెలిపిన ప్రకారం జివిఎంసి నుండి చెల్లించిన సొమ్మును తిరిగి అదే పద్దులో మేయర్ గా నా స్వంత నిధుల నుండి 2 లక్షల 88 వేల రూపాయలను జివిఎంసి కి చెల్లించడమైనదని తెలియజేస్తున్నా నన్నారు. కావున ఈ విషయమై జివిఎంసి నిధులు దుర్వినియోగం జరగలేదని పత్రికా యాజమాన్యాలు గ్రహించాలని కోరుకుంటు న్నానని మేయర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## 9 నుంచి గీతంలో స్త్రీలకు ప్రత్యేక ఫిజియోథెరపి శిబిరం

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ఈ నెల 9వ తేధీన మాతృ దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి ఆధ్వర్యలో వారం రోజుల పాటు స్త్రీలకు ప్రత్యేక ఫిజియోథెరపి శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఫిజియోథెరపి డైరెక్టర్ డాక్టర్ మాధురి కాశీ తెలిపారు. స్త్రీలలో గర్భధారణ, శిశు జననం అనంతరం ఎదురయ్యే శారీరక సమస్యలు ధీర్ఘకాలం వెంటాడుతాయని అమె పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని వయస్సులలో ఉన్న స్త్రీలకు అవగాహన కల్పించడంలతో పాటు ఉచితంగా ఫిజియోథెరపి సేవలు అందింస్తామని ఆమె వెల్లడించారు. గీతం అస్పత్రి ఆవరణ లోని ఫిజియోథెరపి విభాగంలో మే9 నుంచి 14వ తేదీ వరకు ఈ ఉచిత ఫిజియోథెరపి శిభిరంలో వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

### 7, 8 తేదీలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో

## టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్

### ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 7,8 తేదీలలో టెక్నికల్, కల్చర్ ఫెస్ట్ 'అరోరా 2022'ను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ ఫెస్ట్ నిర్వహణ జరుగుతోందన్నారు. శని, ఆది వారాలలో ఉదయం 9 నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటి వర్క్‌షాప్, మెకట్రానిక్స్, సివిల్ డిజైన్ తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులే నిర్వాహకులుగా, విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తొలిరోజు కార్యక్రమాన్ని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు ప్రారంభిస్తారన్నారు. రెండవ రోజు కార్యక్రమానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిలు ముఖ్య అతిథులుగా హజరవుతారన్నారు. ఫెస్ట్‌లో భాగంగా విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించామని వారికి వేదికపై బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

టెక్నికల్ పోటీలు 300 మంది, కల్చరల్ పోటీలకు వెయ్యిమందికిపైగా విద్యార్థులు భాగస్వాములు అవుతున్నారన్నారు. ఏయూతో పాటు ఇతర ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన వేలాదిమంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. కోవిడ్ అనంతరం ఇటువంటి భారీ కార్యక్రమానికి ఏయూ వేదికవుతోందన్నారు. కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలోకన్వీనర్ ఆచ్యా ఎన్.విజయమోహన్, ఆచార్య ఎన్.ఎం యుగంధర్, స్టూడెంట్ కన్వీనర్ పూడి సాయి చరణ్ తదితరులు ప్రసంగించారు.

## అనకాపల్లిలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం!

అనకాపల్లి (విజయభాను న్యూస్) :: ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో దారు ణం జరిగింది. ఆరేళ్ల బాలిక అత్యాచారానికి గురైంది. పక్కింట్లో ఉంటున్న సాయి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాలిక తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో అక్కాచెల్లెల్లు బహిర్భూమికి వెళ్లగా.. నిందితుడు బాలికను లాక్కెళ్లినట్లు తెలుస్తోంది. ఎవరో చెల్లిని ఎత్తుకుపోయారని మరో బాలిక తల్లిదండ్రులకు చెప్పగా.. వారు చుట్టుపక్కల వెతికారు. తీవ్ర రక్తస్రావంతో అపస్మారకస్థితిలో ఉన్న బాలికను తల్లిదండ్రులు గుర్తించారు. చికిత్స కోసం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## సెంటర్ ఫర్ నానో టెక్నాలజీ డైరెక్టర్‌గా ఆచార్య కె.రాంజీ

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి




ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ నానోటెక్నాలజీ డైరెక్టర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు కె.రాంజీ నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా రాంజీని వీసీ అభినందించారు.

## తపాలా ఏజెంట్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తపాలా శాఖ అందిస్తున్న జీవిత భీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా సేవలను విస్తృతం చేసేందుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశాఖపట్నం సీనియర్ సూపరిటంటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు ఎన్ సోమశేఖర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు వివరించారు. పదో తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల అభ్యర్థులను విశాఖఫట్నం డివిజన్ నందు కమీషన్ ప్రతిపాదికన నియమిస్తామని పేర్కొన్నారు. అన్ని తపాలా కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 11వ తేదీన ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల సమయంలో వెలంపేటలోని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు హాజరుకావాలని సూచించారు. నియామకం పొందిన అభ్యర్థులు రూ. 5000 ఎన్ ఎస్ సీ లేదా కేవీపీ రూపంలో ధరావతు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 0891 - 2546237 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చునని విశాఖ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ ఎన్ సోమశేఖర్ రావు వెల్లడించారు.

### టెన్త్ పరీక్షలు నిర్వహించలేని జగన్..

## మూడు రాజధానులు కడతారా?

కడతాడట. రాష్ట్రం నుంచి విదేశాలకు గంజాయి, డ్రగ్స్ పంపే పరిస్థితిని తీసుకొచ్చారు. మరో ప్రజాఉద్యమం అవసరం.. దీనికి అందరూ కలిసి రావాలి. ఆ ఉద్యమానికి తెదేపా నాయకత్వం వహిస్తుంది. నేను అధికారం కోసం పాకులాడే వ్యక్తిని కాదు. సీఎం పదవి నాకు కొత్త కాదు. రాష్ట్రంలో ఉన్న అందరూ పన్నులు కడుతున్నారు. వైకాపా శ్రేణులకు కూడా పన్నులు, ఛార్జీల బాదుడు ఉంది. రాష్ట్ర పునర్ నిర్మాణానికి వైకాపా శ్రేణులు కూడా కలిసి రావాలి. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నాయకులు ప్రజలకు అండగా ఉండాలని.. వాళ్లే ముందుండి నడిపించాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు పెట్టుబడులు

ఉంచాలి. దీనికోసం ఎస్‌ఓపీలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలి, సీఎం యాప్ పనితీరుమీద అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి, పంటలకు ఎక్కడ మద్దతు ధరలు లభించకపోయినా వెంటనే అధికారులు స్పందించాలి, రైతులను ఆదుకునే చర్యలను తీసుకోవాలి, ఆర్బీకేల్లో కియోస్క్‌లు సమర్థవంతంగా పనిచేయాలన్న సీఎం. ఆర్బీకేల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉండేలా చూసుకోవాలన్న సీఎం

వ్యవసాయ ఉత్పత్తుల్లో పెరుగుదల:

రాష్ట్రంలో వ్యవసాయ రంగ పరిస్థితులను వివరించిన అధికారులు, 2021 ఖరీఫ్‌లో 90.77 లక్షల ఎకరాల్లో పంటలు సాగు

రబీ 2021-22లో 54.54 లక్షల ఎకరాల్లో పంటసాగు, 2020-21లో ఆహార ఉత్పత్తులు 165.07 లక్షల మెట్రిక్ టన్నులు, 2021-22లో 171.7 లక్షల మెట్రిక్ టన్నులు, గత ఏడాదితో పోలిస్తే.. ఈఏడాది 4శాతం అధికంగా వ్యవసాయ ఉత్పత్తులు 2021 ఖరీఫ్‌లో వరి, మినుములు, పెసలు, పత్తి ఉత్పత్తులు గత ఏడాదితో పోలిస్తే.. పెరుగుదల 2021-22రబీలో ఆశాజనకంగానే వ్యవసాయ ఉత్పత్తులు, రాష్ట్రంలో అనుకూల పరిస్థితులతో వరుసగా మూడో పంటకూ రైతులు, ఇప్పటివరకూ 66,803 హెక్టార్లలో మూడోపంట సాగు రికార్డు, ఇది లక్ష హెక్టార్లు దాటే అవకాశాలున్నాయన్న అధికారులు గత ఏడాదితో పోలిస్తే 477శాతం పెరిగిన మూడో పంట సాగు విస్తీర్ణం

ఖరీఫ్‌కు సర్వం సిద్ధం:

ఖరీఫ్ 2022కు పూర్తిగా సన్నద్ధమయ్యాయన్న అధికారులు, కావాల్సిన విత్తనాలను అందుబాటులో ఉంచుకున్నామన్న అధికారులు

ఎరువులు కూడా అందుబాటులో ఉంచుకుంటున్నామన్న అధికారులు, ఇప్పటికే 6 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా స్థాయి నుంచి ఆర్బీకే స్థాయి వరకు సిద్ధం చేసుకున్నామన్న అధికారులు సాగునీటికి ఎక్కడా కూడా ఇబ్బందులు రాకుండా సకాలంలో నీళ్లు విడుదల చేసే అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు, సాగునీటికి ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు లేవన్న అధికారులు అందరితో మాట్లాడి సాగునీటి విడుదలపై కార్యాచరణ సిద్ధంచేసుకోవాలన్న సీఎం. ఆర్బీకేల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ వ్యవసాయ సలహామండళ్లతో సమావేశాలు నిర్వహించి షెడ్యూలు రూపొందించుకోవాలన్న సీఎం

కౌలు రైతులకు అండగా..

సీసీఆర్సీపైన అందరికీ అవగాహన కల్పించాలన్న సీఎం, కౌలు రైతులకు దీనివల్ల మేలు జరుగుతుందన్న సీఎం

సీసీఆర్సీ పెంచడంవల్ల కౌలు రైతులకు అన్నిరకాలుగా ప్రభుత్వ సహాయం అందుతుంది. వీలైతే ప్రతి ఇంటికీ వెళ్లి సీసీఆర్సీపై అవగాహన కల్పించాలన్న, సీసీఆర్సీ వల్ల రైతు హక్కుకు ఎలాంటి భంగం కలగదని, దీనిపై పూర్తిస్థాయి సమాచారాన్ని వారికి వివరించాలన్న, అన్ని వివరాలతో ముఖ్యమంత్రిగా నా తరఫు నుంచి ఒక లేఖ పంపించండి యూనివర్శిటీల ద్వారా ఆరునెలల ఇంటర్న్‌షిప్ ఆర్బీకేల్లో ఉండేలా కోర్సులను రూపొందించాలని ఇదివరకే చెప్పాం. వారిచ్చే పరిశీలన, సలహాల కారణంగా మరింత మెరుగుపడుతుంది. ఆర్బీకేల కార్యకలాపాలపై నిరంతరం పరిశోధన కూడా ఉంటుంది

రైతులకు సబ్సిడీపై పరికరాలు:

రైతులకు ఇండివిడ్యువల్‌గా సబ్సిడీపై వ్యవసాయ పరికరాలపై సీఎం సమీక్ష ఆర్బీకేల పరిధిలో ఉన్న యంత్రాలు కాకుండా, రైతులకు సొంతంగా ఎలాంటి వ్యవసాయ పరికరాలు కావాలన్నదానిపై డిమాండ్ సర్వే నిర్వహించామన్న అధికారులు వీటి ఆధారంగా ఆయా వ్యవసాయ ఉపకరణాలను గుర్తించామన్న అధికారులు చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి వారికి సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించాలన్న సీఎం దీనిపై ప్రణాళిక తయారు చేయాలన్న సీఎం ప్రతి ఆర్బీకే పరిధిలో సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందేలా చూడాలన్న సీఎం

మిల్లెట్ పాలసీ:

రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మిల్లెట్‌పాలసీపైనా సీఎం సమీక్ష, చిరుధాన్యాలు సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించాలి

రైతులు సాగు చేసిన తర్వాత మద్దతు ధర, ప్రాసెసింగ్ తదితర అంశాలపైనా దృష్టిపెట్టాలి. దీనిపైన పూర్తిస్థాయిలో కార్యాచరణ సిద్ధం చేయాలి, ఎండ్ టు ఎండ్ సొల్యూషన్ ఉండాలి చిరు ధాన్యాల ఉత్పత్తులకు విలువ జోడించాలి, ఆహారంలో భాగంగా వీటి వినియోగం పెరగాలి, నీటివసతులు అరకొరగా ఉన్న ప్రాంతాల్లో పంటమార్పిడి ఎలా ఉండాలన్న దానిపై ప్రణాళిక సిద్ధంచేయండి తర్వాత వాటి సాగు, ఉత్పత్తులకు మద్దతు ధర, ప్రాసెసింగ్, అదనపు విలువ జోడించడం తదితర వ్యవస్థలన్నీ సిద్ధంగా ఉండాలి: అధికారులు సీఎం నిర్దేశం

ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి వై మధుసుదన్‌రెడ్డి, వ్యవసాయశాఖ కమిషనర్ సి హరికిరణ్, ఉద్యానవనశాఖ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## శిశు గృహ నిత్యం పిల్లలను జాగ్రత్తగాసంరక్షించాలి






మహిళలు, బాలికలకు సంబంధించి నమోదు చేసిన కేసుల వివరాలు, పురోగతిని గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బాధిత మహిళలు, బాలికలకు సత్వర సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అక్కడి సిబ్బందికి సూచనలు, పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తప్పిపోయిన పిల్లలను శిశు గృహ లో చేర్చుకొని కాసేపు వారితో ముచ్చటించి పిల్లలతో కలిసి భోజనం చేసారు. అనంతరం కొత్త జాలారిపేటలో గల అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలకు అన్న ప్రాసన చేసిన అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాలను నిర్వహించి వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కల్యాణి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సీపీసీఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యుడు గొండు సీతారాం, రీజినల్ ఆర్గనైజర్ మంతెన మాధవీ వర్మ, ఆర్జేడీ జి.చిన్మయి దేవి, ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.వి.ఎల్.పద్మావతి, జిల్లా బాలల సంరక్షణాధికారి ఎ.సత్యనారాయణ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

## పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయ భాను న్యూస్) అరకులోయ లో వెలసిన శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవాల నిర్వహ ణకు భారీగా ఏర్పాట్లు ఈనెల 12,13, 14వ తేదీల్లో ఈ ఉత్స వాలు ఘనంగా జరగ నున్నాయి. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు నాయకులు, ఆలయ కమిటీ సంయుక్తంగా ఈ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లా డుతూ స్వామి వారి ఉత్స వాలను ఘనంగా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని, ప్రజలంతా ఈ ఉత్సవాల నిర్వహణకు సహకరించాలని కోరారు. ఉత్సవాల నిర్వహణలో ఎటు వంటి లోపాలు జరగకుండా ఆలయ కమిటీ ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాల్లో మన గిరిజనులంతా పాల్గొనే ఈ వేడుకలను కనుల పండుగగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అప్పలరాము , వైస్ చైర్మన్ రామారావు , కార్యదర్శి పాడి చందు, కోశాధి కారి రంగ , ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు నారాయణ, గంగరాజు, దొరబాబు, అప్పన్న దొర, చిట్టిబాబు , గెమిలి బాబూరావు, రమణ , స్థానిక ఎంపీటీసీ ఆనంద్ , ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కమిడి అశోక్ , ఎంపీటీసీ భీమరాజు , వార్డు సభ్యులు ఆర్కే, త్రినాథ్, లక్ష్మణ్ రావు , కాంగ్రెస్ నాయకుడు భగత్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.





**అమరావతిలో గౌరవ రాజ్య సభ సభ్యులు మరియు వై ఎస్ ఆర్ పార్టీ జాతీయ కార్యదర్శి వి.విజయ సాయిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, మే 15,16,17 తేదిలలో పాడేరులో అంగరంగ వైభవంగా జరగనున్న గిరిజనుల ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగకు తప్పనిసరిగా రావలని కోరి ఆహ్వానించిన పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ మరియు ఎ.పి మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నర్సింగరావు.**

### వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సిహెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన

## 38వవార్డు అధ్యక్షునిగా నియమితులైన పిల్లా నూకరాజుకు నియామక పత్రం అందజేత

### ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దక్షిణ నియోజకవర్గ పరిధిలో గల 38వవార్డులో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వద్ద గల 38వ వార్డు కార్యాలయంలో సంఘం సలహాదారు సిహెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 38వవార్డు అధ్యక్షునిగా పిల్లా నూకరాజుని నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. అదే విధంగా గతంలో సంఘంలో సభ్యులైన వారికి ఉచిత ఇన్స్యూరెన్స్ బాండ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంఘం ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద చాలా పటిష్టంగా ఉందని, ఇది కేవలం బీసీల అభివృద్ధి కొరకు, సంక్షేమం కొరకు స్థాపిం చింది అ, త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో కూడా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తామని, సంఘం సభ్యులకు ఇన్స్యూరెన్స్ అందించడం మా సంఘం యొక్క ముఖ్య లక్ష్యం అని తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పిల్లా అప్పా రావు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పి.సత్యనారాయణ చారి, సి.హెచ్.రమణ, ఆదినారాయణ, కె. కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

# విలు విద్య పోటీలో ప్రతిభ కనబరుస్తున్న ఇద్దరు చిన్నారులు

## ఒకరు కాంస్య, మరొకరికి 3వ బహుమతి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్' ప్రశంసలు, అభినందించారు



అల్లూరిజిల్లా.( విజయభాను)పాడేరు : రాష్ట్ర స్థాయి అండర్-9 విలు విద్య టోర్నీలో అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కు చెందినా ఇద్దరు చిన్నారులు చక్కటి నైపుణ్యం ప్రదర్శిస్తున్నా ఒకరేమో. కాంస్య పతకం సాధించగా, మరొకరేమో 3 వబహుమతి సాధించి మన్యంమట్టిలో మణిక్యాలు అనిపించుకొని పలువురి మన్ననలు పొందారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉంది..విజయవాడలో జరిగిన ఈ టోర్నీలో అండర్-9 బాలికల ఇండియాన్ రౌండ్ ఈవెంట్స్ లో అల్లూరి సీతారామరాజు జిల్లా కు చెందినా వి.వైష్ణవి,మోదమంబ పాఠశాలలో 3 వ తరగతి చదువుతున్న వూడి. యశస్వి, లు ఇద్దరు పాల్గొని చక్కగా ఆట నైపుణ్యం ప్రదర్శిస్తూ.. ముందుకుపోయి. వైష్ణవి(కాంస్య పథకం సాధించగా), యశస్వి(3వ బహువ ంతి సాధించి)విజేతలుగా నిలిచి సత్తాచాటారు. కాగా ఇద్దరు కూడా త్వరలో రాజమండ్రి లో జరిగే జాతీయ స్థాయి విలువిద్య ఛాంపియన్ షిప్ టోర్నీకీ ఎంపికైనదుకు అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం వారిని అశ్వర్ధించి అభినందించి, ప్రశంసించారు. మరిన్ని విజయాలు సాధించి మన జిల్లా పేరు ప్రఖ్యాతాలు తీసుకుని రావాలని అన్నారు. అలాగే పలువురు చిన్నారులకు అభినందించి ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో విలువిద్య ఉమ్మడి జిల్లాల అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శి లు సూర్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ లతో పాటు వ్యాయమ ఉపాధ్యాయులజిల్లా అదరిటీఅధికారిసింహాచలం, విలువిద్య కోచ్. సుధాకర్ నాయుడు, పిఇటిలు వినోద్, చిట్టిబాబు తో పాటు పాఠశాల హెచ్ ఎం. నాగమణి సిబ్బంది,పాల్గొన్నారు.

# ల్యాండ్ పూలింగ్ పేరిట రైతులను నట్టేట ముంచారు



సబ్బవరం (విజయభాను న్యూస్): వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరిట రైతులను నట్టేట ముంచిందని, రైతులు అయోమయంలో ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి సబ్బవరంలో రోడ్డు షో లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ వైసీపీ ప్రభుత్వం హయాంలో నిత్యావసర వస్తు వుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, బస్సు చార్జీ లను పెంచి రాష్ట్రాన్ని బంగాళా ఖాతంలో ముంచిం దని ఎద్దేవా చేశారు.తమ ప్రభుత్వం హయాంలో 32 వేల టిడ్కో గృహాలు నిర్మించామని,వాటిని ఇంతవరకు లబ్ధిదారులకు ఈ ప్రభుత్వం పంపిణీ చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో ముంచడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.రానున్న ఎన్నికల్లో యువత నడుంకట్టి తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ల్యాండ్ పూలింగ్ రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఆయన వెంట మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, గండి దేముడు, బర్ణికాన బాబూరావు, కోటాన అప్పారావు, బోండా సత్యరావు, బుచ్చిరాజు, పల్లా తాతారావు, బోకం సత్యనారాయణ, దెడ్డము ప్రసాద్, గొర్లి కృష్ణ చైతన్య,కరణం రాము నాయుడు కోరాడ శ్రీను,ఆకుల గణేష్, గవర సత్యనారాయణ, గవర అప్పారావు, పడాలశ్రీను సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారి శ్రీను ఆధ్వర్యంలో వినాయకుని వార్షికోత్సవ వేడుకలు

## అన్న సమారాధన-విశేష స్పందన





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం నాయుడు పాలెం గ్రామంలో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయంలో వరసిద్ధి వినాయక 4వ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం అంగరంఘ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా కూండ్రపు శ్రీను (రెవిన్యూ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్) ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సహకారంతో శ్రీ సిద్ది వినాయక గణపతి హెూమం, ప్రత్యేక పూజలు వేద పండితులు శ్రీ అందుకూరి సత్యనారాయణ మూర్తి చే ఘనంగా జరుపించారు .చుట్టుప్రక్కల గ్రామ పంచాయతీ ప్రజలు అందరూ శ్రీ గణపతి హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసుకున్నారు.అనంతరం సిద్ధి వినాయక ఆలయం వద్దను పూజ కార్య క్రమానికి విచ్చేసిన భక్తులకు సుమారుగా 1000 భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈఅన్న సమారాధనకు విశేషస్పందన లభించింది. ఈ అన్నసమారాధనలో పంచాయితీలో గల ప్రజలు పాల్గోనీ తీర్థప్రసాదమును స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో కూండ్రపు మధు, నాయకులు,కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.

# ఇండో స్టార్ హెూమ్ ఫైనాన్స్ సేవలు అభినందనీయం

## ఎంపీ ఎంవివి.సత్యనారాయణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రస్తుత తరుణంలో సొంత ఇల్లు కట్టుకోవడం చాలా మందికి ఒక కలగా మిగిలిందని, వారి కలలను నిజం చేసేందుకు ఇండో స్టార్ హెూమ్ ఫైనాన్స్ ముందుకు రావడం అభినంద నీయమని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్య నారాయణ కొని యాడారు. శ్రీ రామ థియేటర్ రోడ్డులో ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్ ఎదురుగా ఇండో స్టార్ హెూమ్ ఫైనాన్స్ నూతన శాఖ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ ఎంవివి సత్య నారా యణ హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ మహానగరంలో సొంతింటి కలను నిజం చేసేందుకు లోన్ సదుపాయాన్ని అందిస్తున్న ఈ హెూమ్ ఫైనాన్స్ సంస్థ దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండో స్టార్ హెూమ్ ఫైనాన్స్ డిప్యూటీ సీఈవో శ్రీజిత్ మీనన్, నూతన శాఖ మేనేజర్ వర్షం వెంకట్, సంస్థ స్టేట్ హెడ్ మల్లికార్జున రావు, ఏరియా హెడ్ కుమార్ శేఖర్, క్లస్టర్ హెడ్ ఆర్. వెంకట్రావులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా అన్ని వర్గాల ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి, ఇల్లు కొనుక్కోవడానికి, ఇంటి సంబంధిత రిపేర్ వంటి వాటికి లోన్ సదుపాయాన్ని అందిస్తు న్నామన్నారు. పాన్ ఇండియాలో తమ సంస్థకు 350 శాఖలు ఉన్నాయన్నారు. ఇప్పటికి 50 కోట్ల రూపాయల లోన్స్ సదు పాయాన్ని అందించా మన్నారు. సొంత ఇంటికి లోన్ పొందేం దుకు సులభమైన చిరునామాగా తమ సంస్థ నిలుస్తోందన్నారు. లోన్ కు ఆదాయ రుజువులు అవసరం లేదన్నారు. సరళీకృత డాక్యుమెంటేషన్ తో కస్టమర్ కోరిన విధంగా లోన్ సదుపాయాన్ని అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# జీవిఎంసీ 2వ వార్డు లో డ్రైనేజీ పనులు ప్రారంభం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ ప్రక్కన ఉన్న నమ్మివాని పేట గ్రామంలో 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి కి స్థానిక ప్రజలు డ్రైన్ లేవని తెలియజేశారు. విషయాన్ని మాజీమంత్రి స్థానిక శాసనసభ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు దృష్టికి తెలియజేయగా ఆయన ఈ విషయంపై స్పందించి వెంటనే 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ,2వ వార్డు నాయకులు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో చిల్ల భాస్కర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, అక్కరమాని రాజేష్, శిల్లా వంశీ రెడ్డి, నమ్మి లక్ష్మణ, సీరపు నర్సింగ్ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## విగ్రహారాధన, అవతారతత్వం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# టీడీపీ హయాంలోనే యాదవ కులాలకు న్యాయం జరిగింది

**- నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం నాయకులు తో ఇష్టాగోష్ఠి.**



టెక్కలి/నిమ్మాడ ( విజయభాను న్యూస్) : నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టెక్కలి నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు తో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే యాదవ కులానికి న్యాయం జరిగిందని ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవలకు అన్ని విధాలా ఆదుకుంటామని, ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుసుకోవడం జరుగుతోంది కావున అందరూ ఐక్యంగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు ఈకార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు కలగ జగదీష్, నియోజకవర్గ నాయకులు ఇప్పిలి జగదీష్, సుబ్బి జానకిరామ్, తదితరులు ఉన్నారు.





**ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు మేరకు ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల కమిషన్ చైర్మన్ మరియు కమిషన్ సభ్యులుగా నియమింపబడ్డ కేసలి అప్పారావు, బాలల హక్కుల రథసారథి సీఆర్పీపిఫ్ రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గాజువాక సీఆర్పీఫ్ ప్రధానకార్యదర్శి ఢిల్లీ సనపల.**

# కవి సమయం

## 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్

# పంచాంగం

మాసం : వైశాఖ ; తిథి : షష్ఠి ఉ.11.08; పునర్వసు ఉ.9.05; సా.వ.5.51ల 78.37.

**శనివారం 07-05-2022**

a **మేషం** : ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

b **వృషభం** : బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

c **మిథునం** :మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

d **కర్కాటకం** : కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

e **సింహం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

f **కన్య** : నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

h **వృశ్చికం** : స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

i **ధనుస్సు** : చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

j **మకరం** :పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

k **కుంభం** : ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

L **మీనం** : మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

# భక్తి వాఙ్మయంలో భజగోవిందం

## సంకీర్తన



క్షణక్షణం మానవ జాతి యావత్తు అశాంతితో కొట్టుమిట్టాడుతోంది. స్వార్థము, మోహము, తృష్ణ, డంభములతో నడిచే మానవ జాతికి సత్సాంగత్యము, భగవద్భక్తి మొదలైన ఆర్షధర్మములే ప్రశాంతిని చేకూర్చగలవు. శంకర భగవత్పాదులు అందించిన భజగోవింద స్తుతి భక్తివాఙ్మయములో అద్వితీయ మైనది. ధార్మిక ప్రబోధము, విష్ణుభక్తి ప్రేరకముఅగు ఈ స్తుతికిగల భక్తిప్రచారము అనన్యసామాన్యము. దీనికి మోహముద్గరమని నామాంతరము కలదు. ఈ స్తుతి పండితులనుండి పామరుల వరకూ జీవన సత్యాన్ని బోధిస్తుంది. దీనిని పఠించుటవలన, అందలి సారాన్ని కొంతలోకొంతైనా ఆచరించిన జన్మ ధన్యత నొందగలదు. ఈ స్తుతి ఛందములోను, పద్య శిల్పము లోను, భావగౌరవములోను పదముల పొందికలోను అత్యంత రమణీయమైనది. శంకర భగవత్పాదులు అపర శంకరావతారం కారణజన్ములు. 32 సంవత్సరములే జీవించినా శంకరులు ఆనాటి సాంఘీక, సామాజిక, ఆధ్యాత్మిక స్థితిగతులను సమూలాగ్రంగా సమీక్షించి, భారత జాతిని ఒక్క త్రాటిపై తెచ్చిన ఘనత వీరికే చెందుతుంది. హిందూ మతస్థులందరికీ, అన్ని శాఖలవారికి అనువుగా స్తోత్రరాజాలను రచించిన ఘనత ప్రప్రథమంగా శంకరులకే చెందుతుంది. మూడు పర్యాయములు భారతదేశ సంపూర్ణ యాత్రచేసి అద్వైత తత్వాన్ని ప్రతిపాదించిన మహనీయులు శంకర భగవత్పాదులు. నాలుగు చెరగులా నాలుగు శంకరాచార్య పీఠాలను స్థాపించి ఆధ్యాత్మిక ప్రతిపత్తి కల్పించిన పరివ్రాజకుడు శ్రీ శంకర భగవత్పాదులు. ఒక విధంగా భారతీయ జీవన విధానాన్ని దిశానిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ శంకర భగవత్పాదులు. అసలు భజగోవింద స్తుతి రచించటానికి ఒక వృద్ధుడు కారణభూతుడు. వ్యాకరణ పాఠాన్ని వల్లెవేయటంవలన ప్రయోజనం లేదని గోవిందుని భజించుటయే ముఖ్యమని, అదే మానవ జన్మకు తరుణోపాయమని భజగోవింద స్తుతిని అందించారు శంకర భగవత్పాదులు. మొదటి శ్లోకంలో భజగోవింద మూడుసార్లు అనటంలో పునరుక్తి దోషములేదనుట భాషాకోవిదుల అభిప్రాయం. విషయము అర్థమైన రీతిలో నివేదిం చటంలో ఔచిత్యమున్నది. మొదటిసారి దీక్షాగురువులు గోవింద పాదులవారిని స్మరించటం, రెండవసారి శ్రీమన్నారాయణు ని మూడవసారి తత్వభూతమైన స్వరూపాన్ని స్మరించారని వ్యాఖ్యానకారుల అభిప్రాయం. ఇక శ్లోకాల విషయానికి వస్తే అత్యాశలేని జీవితం. ఉన్నదానిలో సంతృప్తి చెందటం (మూఢ జహిహిధనాగమతృష్ణాం), మోహాన్ని వదలి మానవీయంగా బ్రతుకుట నేర్చుకోవాలి (నారిస్తన భరనాభిదేశం), స్వజనులు వ్యవహరించేరీతి. మరణ సమయంలో భార్యాపిల్లలు భీతి చెందుట (యావత్పవనో నివసతిదేహే) వివరిస్తారు. అలాగే యదార్థతత్వాన్ని చింతన చేయాలి (కాతేకాన్తాకస్తే పుత్రః), నిస్సంగత్వం, నిర్మోహత్వం, నిశ్చలతత్వం, జీవనముక్తి హేతువు (సత్సంగత్వే నిస్సంగత్వం)గా స్వీకరిస్తూ ధనవన గర్వాన్ని వీడి శాశ్వతతత్వాన్ని పొందే ప్రయత్నం చేయాలి. (మాకురువన గర్వ) సజ్జన సాంగత్యంతోనే జన్మతరిస్తుంది (కాతేకాన్తాధనగత చింతా), బహుకృత వేషాలతో జీవిత వలయంలో చిక్కుకొని సత్యదర్శనాన్ని పొందటంలేదు. (జటిలో ముండిలుంచితకేశః) అంతేగాదు జ్ఞానవిహీనునికి గంగాసాగర గమనం ముక్తినందించదని (కురుతే గంగాసాగర గమనం) సర్వసంగ పరిత్యాగికి సుఖానుభూతి సులభతరమని (యోగరతోవా భోగరతోవా), నేనెవరినని ప్రశ్నించుకుంటే సంసార స్వప్నతుల్యమని (కస్త్వంకో అహంకుత ఆయాతః) బోధపడుతుంది. సమచిత్తుడవైతేనే పరమాత్మను పొందగలవు. (త్వయిమయిచ అన్యత్రైకోవిష్ణుః), సమత్వభావన అలవరచుకుంటే (శత్రౌమిత్రౌపుత్రౌ బంధౌ), సో అహం తత్వాన్ని గ్రహించగలవు. (కామక్రోధంలోభం మోహం). అలాగే ధనార్జనవల్ల శుఖము కలుగదు (అర్థమనర్థం భావయ నిత్యం). చివరగా ప్రాణాయామం, జపతపాదుల వలన సత్యతత్వం బోధపడుతుంది.

(ప్రాణాయామం ప్రత్యాహారం). గురువు నాశ్రయించిన వానికి పరమాత్మ దర్శనం సులభతరవౌతుంది. ఎటొచ్చి వాటిని ఆచరణాత్మకం చేసినపుడే వ్యక్తి సంస్కారవంతుడు కాగలడు. ఇటువంటి జీవన సత్యగుళికలని మనిషి పుట్టుకనుండి మరణం వరకు అన్ని ఇతివృత్తాలని తత్వవిచారంగా 32 ఏళ్ళ వయస్సులో రచించటం శంకర భగవద్పాదులు, అవతార పురుషులని ఘంటాపథంగా చెప్పవచ్చు.

ఈ శ్లోకాలను పఠించాలి, అందలి మూలార్థాన్ని స్వీకరించి మానవ జన్మను సార్థకత చేసుకోవాలి. శంకరాచార్య రచించిన కనకధారా స్తవము, సౌందర్య లహరి ఇత్యాది రచనలు దైనందినంగా దీక్షాతత్పరులుగా పఠిస్తే సర్వకార్యసిద్ధి లభించుటయే గాక, మానసిక ప్రశాంతత సిద్ధించగలదు.

## సింహాద్రి నాధున్ని దర్శించుకున్న
# ఐపిఎల్ వ్యాఖ్యాత వై.వేణుగోపాల్



సింహాచలం (విజయభాను న్యూస్): శ్రీ సింహగిరి సింహాద్రి నాథున్ని మాజీ క్రికెట్ సభ్యుడు ఏ సీ ఏ మాజీ డైరెక్టర్ ఐ పి ఎల్ వ్యాఖ్యాత వై వేణుగోపాల్ శుక్రవారం కుటుంబ సమేతంగా సింహాద్రి నాధున్ని దర్శించుకున్నారు సింహాచలం చేరుకున్న ఆయనకు కుదేవస్థానం అధికారులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలుకగా అంత రాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ ఆల యంలో పూజలు జరిపారు బేడా మండపంలో వైధికులు వేధ ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వారికి స్వామి వారి చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# బొర్రా జంక్షన్‌లో ఆటో చోరీ



పోయిన ఆటో (ఫైల్ ఫోటో)

అనంతగిరి (విజయభాను న్యూస్) : బొర్రా జంక్షన్ (ములియ గూడ) లో ఆటో చోరీకి గురైంది. ములియగూడ గ్రామ నివాసి అయిన రామకృష్ణ గత కొంత కాలంగా ఎపి 39 టీఈ 7059 నెంబరు గల ఆటో నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఎప్పటి లాగే గురువారం నాడు సర్వీస్ కు వెళ్లి రాత్రికి రామకృష్ణ ఇంటి సమీపంలో పార్క్ చేశాడు.

ఉదయం లేచి చూసే సరికి ఆటో కనిపించక పోవడం తో లబోదిబోమంటు అనంతగిరి పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిం చారు. అలాగే బంధు మిత్రులు సాయం తో ఆటో కోసం అన్వేషణ మొదలుపెట్టాడు. ఇదిలా ఉంటె కొద్దీ రోజుల క్రితం ఇదే ప్రాంతంలో బైక్ చోరీ కి గురైంది. తక్కువ సమయం లో రెండో సంఘటన జరగడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు.

# దేవస్థాన కమిటీ రద్దు చేయాలి : ఎమ్మెల్యే



యానాం (విజయభాను న్యూస్) : భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ కార్యవర్గాన్ని తక్షణమే రద్దు చేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తన కార్యాలయంలో స్థానిక పాత్రికేయు లతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలకు సంబంధించి అడిట్ నిర్వహించి దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని కోరడం జరిగింది అన్నారు ఇటువంటి తరుణంలో గత కమిటీని నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం దేవాలయ ధ ధర్మాదాయ శాఖకు సరైన నిర్ణయం కాదని ప్రజాఅభీష్టం మేరకు కమీటీ నిర్వహించాలని అధికారుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వల్లే 10 వ తరగతి ప్రశ్న పత్రం లీక్.. తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పదవి కి రాజీనామా చేయాలి : టి.ఎన్.ఎస్.ఎఫ్ డిమాండ్



అల్లూరిజిల్లా. విజయభాను)పాడేరు. అల్లూరి సీతరామరాజు జిల్లా - పాడేరుటి.ఎన్.ఎస్ ఎఫ్ రాష్ట్ర కమిటీపిలుపు మేరకుశుక్రవారం స్పందన కార్యక్రమంలో బాగంగా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. పదో వ తరగతి పరీక్ష పత్రం లికేజకు కారణలు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లేనాని, పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి సంబంధిత బాద్యులను కఠినంగా శిక్షంచలని టి.ఎన్.ఎస్.ఎఫ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ సంఘటన పై...

స్థానిక కలెక్టర్ సాను కూలంగా స్పందించి విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.స్థానిక అల్లూరి జిల్లా కేంద్రం తో పాటు పలు మండలంలో పూర్తిగా మాస్కపి లు జరిగాయాన్ని విద్యార్థుల నుండి నగదు, వసతి గృహ నిర్వాహకులు నుండి అందానంగా 15వేలు మేనేజ్ మెంట్ చేసేందుకు వాసులు చేసారని వారి పైన కూడా విచారణ జరపాలని పత్రిక కథనలను ఉన్నత అధికారులు స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్య నారాయణ టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వనుగు త్రినాధ్ పాడేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండపల్లి నితిన్ కుమార్ అరకు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాకరి గిరి బాబు అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి సెర్రేకి పండయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా ఆదిశంకరాచార్యులు జయంతి వేడుకలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రము శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శుక్రవారం శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వెంపటి.గురు దత్తాత్రేయ శర్మ,ఇంద్రగంటి. సుధీర్ ముందుగా గర్భాలయంలో ఉన్న శ్రీ స్వామి. అమ్మవార్ల ఉత్సవమూర్తులను తోడ్కొని వచ్చి వివిధ రకాల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి దర్బార్ సేవ మండపంలో ఉన్న సింహాసనం పై ఆసీనులు గావించి తదుపరి శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యులు చిత్రపటం పట్టుకొని ఆరాధన చేస్తూ తూర్పు రాజగోపురం ప్రాంగణం చుట్టూ ప్రదక్షణ గావించారు. అనంతరం అర్చకులు ఆదిశంకరాచార్యుల చిత్రపటం శ్రీ స్వామి అమ్మవార్లు దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వేదపండితులు ముత్య. సత్యనారాయణ౦, బ్రహ్మశ్రీ చామర్తి.కన్నబాబు మరియు ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం,ఆలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీమిలి బీచ్ రోడ్డు లో విరిగిన పైలాన్

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : బీచ్ రోడ్డు లో ఉన్న పైలాన్ లో మొక్కలు పెరిగిపోవడం దాంతో ఊడలు బలంగా తయారయి కొన్ని బొమ్మలు విరిగి పడిపోయాయి అంత వరకూ అక్కడే మత్యకార మహిళలు, ఒక బిక్షగాడు ఉన్నారు. వారు వెటలిపోయిన తర్వాత విరిగి కింద పడిపోయింది.దాంతో తృటిలో వాళ్ళు తప్పించుకున్నారు.

విషయం తెటలుసుకున్న వైకాపా 3వ వార్డు సీనియర్ నాయకులు మైలపిల్లి షణ్ముఖరావు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ పరిస్థితి చూసిన అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భీమిలీ ప్రాంతం అంటేనే పర్యావరణానికి మారు పేరనీ, ఈ విధంగాఒకొక్కటిగా శిథిలావస్థకు చేరుకుంటే పర్యాటక రంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందనీ అన్నారు. పైలాన్ శిథిలావస్థకు చెరుకుందనీ అందులో పెరిగిన మొక్కలు తీయించండనీ అనీ కమీషనర్ కు గతంలో చెప్పామనీ అన్నారు.

బీచ్ కు ఇటువైపే నిత్యం అనేకమంది వెలు తుంటారనీ,జోనల్ కమీషనర్ ఎస్ వెంకట రమణ కు చాలా సార్లు చెప్పిన కూడా పట్టించుకోలేదనీ ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే గ్రంథాలయం ఎదురుగా ఉన్న అల్లూరి సీతారామరాజు పార్క్ దగ్గర చాలా పిచ్చి మొక్కలు పెరిగి పోయి అధ్వానంగా తయారైంది కొన్ని బొమ్మలు శిదిలావస్తు లో ఉన్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోగలరనీ ఆయన అధికారులను కోరారు.

# పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం
### లంకెలపాలెం సెక్షన్ ఎఇ జగదీశ్వరావు



పరవాడ, (విజయభాను న్యూస్) : లంకెలపాలెం నుండి పెదముషిడివాడ సబ్ స్టేషన్ పరిధిలో లో 33 కెవి మెయింటెనెన్సు కారణంగా ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పెదముసిడివాడ ,కన్నూరు ,మంత్రి పాలెం , లంకెలపాలెం,గంజి పేట,వినాయక నగర్ ,శ్రీ రామ్ నగర్ కాలనీ, గొల్లపేట , ఇ.మర్రిపాలెం,గొన్న వాని పాలెం మరియుఫార్మాసిటీ కాలనీతథితర ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని లంకెలపాలెం సెక్షన్ ఎఇ జగదీష్ తెలిపారు. కావున వినియోగదారులు అందరూ సహకరించాలానీ ఈసందర్భంగా ఎఇ జగదీశ్వరావు కొరారు.

# పిడుగుపాటుకు ఆవు, మేక మృతి



అనంతగిరి (విజయభాను న్యూస్) : యన్, ఆర్, పురం, పంచాయతీలో దిగువ కోటపర్తి గ్రామానికి చెందిన జన్ని పోలయ్యకు చెందిన ఆవు,ఒక మేక, పిడుగుపాటుకు చని పోయాయని రైతు తెలిపాడు ప్రభుత్వం తమను ఆదు కోవాలని కోరుచున్నాడు.

### అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు



అల్లూరిజిల్లా.(విజయభాను)పాడేరు. : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగాఏర్పడినఅల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను శుక్రవారం మాజీ మంత్రి పసుపులేటి. బాలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

# నేడు యానాంకు విశాఖ శారదా పీఠాధిపతులు

యానాం (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర లు శనివారం యానాం ఓల్డేజ్ హోమ్ ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 11.30 గంటలకు స్థానిక ఓల్డేజ్ హోమ్ ను పరిశీలిస్తారు. వృద్ధాశ్రమంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను పరిశీలించ నున్నారు అలాగే వృద్దులకు అనందనిలయం చిన్నారులకు పండ్లు పంపిణీ చేయనున్నారు అనంతరం పాండిచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు నివాసానికి సందర్శించి అనంతరం విశాఖ బయలుదేరుతారు

## వనదుర్గమ్మ వారి ఆలయంలో
# ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్): కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ,పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గంటలకు పూర్ణహుతి గావించారు.పూజా కార్య క్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధి కారులు, సిబ్బంది,భక్తులు, గ్రామస్థులు తది తరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో
# డిగ్రీ కళాశాలలో యోగా దినోత్సవం



పాడేరు (విజయభాను న్యూస్): జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా దినోత్సవం లో భాగంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ యోగ వల్ల మనసు ప్రశాంతత మానసిక ఉల్లాసం ఏకాగ్రత తో పాటు వ్యక్తి యొక్క ఆలోచనా విధానాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు రమేష్, గౌరీశంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో యోగాపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని యోగా వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం జల శక్తి అభియాన్ అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి ఎలా సంరక్షించుకోవాలో ఇంకుడు గోతులను ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలి నీటి నిలువలను ఎలా పొదుపు చేసుకోవాలి అనే విషయాలను హిందీ విభాగం సవివరంగా వివరించారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థి నాని బాబు మాట్లాడుతూ నీటి పొదుపు చేయాలంటే పర్యావరణాన్ని పరిరక్షించాలని మొక్కలు నాటడం ఇంకుడు గుంతలను తీయడం ప్లాస్టిక్ ను నివారించడం వంటి అంశాలపై వివరించారు.

## నూతన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బి.నాగేశ్వరరావు

కాత్రేనికోన : కాత్రేనికోన మండలం విద్యుత్ కార్యాలయం నందు నూతన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) గా బి నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు ఉప్పలగుప్తం మండలం నందు పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు రావడం జరిగిందని ఆయన తెలిపారు . నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యలను పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ సిబ్బందితో కలిసి టీం వర్క్ చేస్తూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఇప్పటివరకూ ఇక్కడ విధులు నిర్వర్తించిన శ్రీహరి ఉప్పులగుప్తం బదిలీ పై వెళ్ళారు.

# పెండింగ్ కేసులు త్వరితగతిన దర్యాప్తు చేయండి




**మొదటి పేజీ తరువాయి**

కొన్ని ముఖ్యమైన సూచనలను అందజేసినారు. ఎంవిపి పోలీస్ స్టేషన్ ప్రాంతాల అయిన పెద్ద జాలరి పేట, వాల్తేర్ ప్రాంతాల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రైమ్ విభాగమునకు వెళ్లి అక్కడ గ్రేవ్ క్రైమ్ మరియు ఇతర కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసులు విచారణను వేగవంతం చెయ్యడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఇచ్చినారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న ఎస్సైలు కొరత ఉందేమోనని అడిగి తెలుసుకున్నారు మరియు పోలీస్ స్టేషన్ సెల్లార్లో వాహనాలు పెట్టిన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా సూచనలను ఇచ్చినారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న మంచినీటి సమస్య, మహిళా సిబ్బంది సంక్షేమం కోసం కొన్ని ఆదేశాలు జారి చేసినారు.

# ఆత్మీయ సభను విజయవంతం చేయాలి... ఎమ్మెల్యే

యానాం (విజయభాను న్యూస్) : ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా అభిమానులు, నాయకులు ఈనెల ఎనిమిదో తేదీన ఏర్పాటు చేస్తున్నారు ఆత్మీయ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..

రాజీవ్ గాంధీ బీచ్ ఎన్ ఇ సి జట్టి ప్రాంగణంలో గొల్లపల్లి అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సభ కు పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ ఎబ్లమ్ సెల్వం, మరో ముగ్గురు ఎమ్మెల్యేలు పుదుచ్చేరి నుండి యానాం వస్తున్నారని ఏడో తేదీన స్థానికంగా పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని ఎనిమిదో తేదీన ఉదయం పదిన్నర గంటలకు జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరవు తారన్నారు.

ఈ కార్యక్రమానికి యానాం, పరిసర ప్రాంతాల ప్రజలు అభిమానులు నాయకులు పాల్గొన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అశోక్ పిలుపునిచ్చారు.

# యానాం వెంకన్న ఆలయ నిర్మాణానికి టీటీడీ 3 కోట్లు మంజూరు ...మల్లాడి

యానాం (విజయభాను న్యూస్) : శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాని ట్రస్టు ద్వారా రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు టీటీడీ బోర్డు సభ్యుడు, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి రాజుల కాలం నాటి సుమారు ఐదు వందల సంవత్సరాల నాటి చరిత్ర కలిగిన యానాం మీసాల వెంకన్న ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గుడిని కూల్చి వేయడం జరిగింది అయితే గుడి నిర్మాణానికి పలు ఆటంకాలు ఎదురవడంతో ఎట్టకేలకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.

మొదటి విడతగా కోట్ల రూపాయలు చెక్కును మంజూరు చేశారని మిగిలిన రెండు కోట్లు 50 లక్షలు చొప్పున నాలుగు విడతల్లో ఇచ్చేందుకు నిర్ణ యం తీసుకోవడం జరిగింది అన్నారు.

యానాం వెంకన్న అలయానికి నిదులు మంజూరు చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, టిటిడి ఉన్నతాధికారి కే జవహర్ రెడ్డి, మిగిలిన బోర్డు సభ్యుడు అందరికీ ప్రజల తరపున మల్లాడి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘన, ద్రవ పదార్థాల నిర్వహణ లో "క్లాప్" కార్యక్రమం ముందంజలో ఉండాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ జివిఎంసి ఆరోగ్యంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ్వారా జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ "క్లాప్" కార్యక్రమం ముందంజలో ఉండాలని జివిఎంసి కమిషనర్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ప్రతి జోన్ లో ఉదయం 6 గంటల నుండే "క్లాప్" వాహనాలు విధులలో ఉండేలా చూడాలని జోనల్ కమిషనర్ లను ఆదేశించారు. ఉదయం వాహనానికి ఇంధనం కొరకు పెట్రోల్ బంకుకు వెల్తున్నందున చెత్త సేకరణకు ఆలస్యం అవుతున్న దృష్ట్యా, వాహనంలో ఇంధనం ముందురోజు సాయంత్రం నింపుకునే విధంగా చూడాలన్నారు. చెత్త తరలించే వాహనాలను, డంపర్ బిన్నులను ఎప్పటికప్పుడు దుర్వాసన రాకుండా శుభ్రం చేయాలని ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా చెత్త సేకరించే ప్రతి వాహనం నిర్దేశించిన సమయానికి ఆయా పాయింట్ల వద్ద తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలని, అందుకు శనివారం, ఆదివారం సచివాలయ శానిటరి కార్యదర్శులు చెత్త సేకరించే వాహనంలో ప్రయాణించి ఏ ఏ పాయింట్ కి, ఏ ఏ సమయానికి వాహనం వెళుతుందో వివరాలను నమోదు చేసుకుని, ఆ విధంగా టైముతో పాటు రూట్ మ్యాప్ తయారు చేసి, వాహనము లోని డ్రైవర్ వద్ద, సచివాలయాలలో, జోనల్ కమిషనర్ వద్ద, శానిటరి కార్యదర్శి వద్ద ఒక్కొక్కటి ఉండేటట్లు చూడాలని తెలిపారు. అన్ని జోన్లలో యూజర్ చార్జీలు చాలా మందకొడిగా ఉన్నాయని, యూజర్ చార్జీలు, ఇళ్ళు మ్యాపింగ్ శతశాతం పూర్తి కాలేదు. అది వారంలోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని, యూజర్ చార్జీల వసూలు వేగవంతం చేయాలని, ముందుగా జివిఎంసి అధికారులు, శానిటరి సూపర్వైజర్లు, శానిటరి సెక్రటరీలు, శానిటరి ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, యూజర్ చార్జీలను మూడు నెలల గాని, ఆరు నెలల గాని ముందస్తుగా చెల్లించాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని కాలువలు, గెడ్డలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యర్థాలు తొలగించాలని ఆదేశించారు. వార్డులో ప్రతి వీధిలో ఉన్న కాలువలను ప్రధాన కాలువలకు రూట్ మ్యాప్ తయారు చేసుకొని ఉండాలని, ఏ కాలువ, ఏ ప్రధాన కాలువకు అనుసంధానం అవుతుందో అడిగిన వెంటనే చెప్పే విధంగా కార్యదర్శులు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. తడి- పొడి మరియు ప్రమాధకరమైన చెత్తను వేరు వేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందించే విధంగా యూజర్ చార్జీలపై ప్రజలకు వాలంటీర్లు, ఆర్.పి.ల ద్వారా మరింత అవగాహన కల్పించాలని, దుకాణాల డి%ఋఎజా%బీఓ ట్రేడ్ లైసెన్స్ మ్యాపింగ్ త్వరితగతిన శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులను పిన్ పాయింట్ వారిగా సర్దుబాటు చేసి, విధులు సక్రమంగా నిర్వహించేలా చూడాలని ఎవరికి నిర్దేశించిన పనిని వారికే కేటాయించాలని చెత్త పడే ఖాళీ ప్రదేశాలను గుర్తించి చెత్త వెయ్యకుండా చర్యలు చేపట్టాలని ఇప్పటికే చాలా వరకు చెత్త బుట్టలు పంపిణీ చేశామని దాని ద్వారా తడి పొడి చెత్త తీసుకోవాలని ప్రతి దుకాణాదారులు వద్ద మూడు రంగుల చెత్త డబ్బాలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జివిఎంసి పాత సమావేశ మందిరం నుండి అదనపు కమిషనర్లు వై. శ్రీనివాసరావు, ఎస్.ఎస్. వర్మ, ఇతర జివిఎంసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



చింతపల్లి (విజయభాను న్యూస్) : ఆదివాసీ రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ టి. అనురాధ అన్నారు. మండలంలోని తాజంగి పంచాయతీ బోయపాడులో ట్రాక్టర్తో విత్తనం నాటే యంత్రంపై శాస్త్రవేత్తలు క్షేత్ర ప్రదర్శన ఇచ్చారు. గ్రామంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో యంత్రంతో వేరుశనగ ఎరువు, విత్తనం ఒకేసారి నాటి రైతులకు అవగాహన కల్పించారు.

# మగువలకు దేశవ్యాప్తంగా ఉన్న డిజైన్లను అందిస్తున్న ఎగ్జిబిషన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం నోవాటెల్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ది పింక్ టౌన్ పాప్ అప్ బజార్ (ఎక్సిబిషన్ అండ్ సేల్) ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రమణి కుమారి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్లో దేశవ్యాప్తంగా ఉన్న డిజైనర్స్ యొక్క వస్త్ర దుకాణాలు,కరణ్ జోహార్ డిజైనింగ్ జూలరీ మరియు డైమండ్ గోల్డ్ జ్యువలరీ ఉన్నాయని విశాఖ ప్రజలు దీన్ని వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా భాగస్వాములు అంకిత , దివ్య, భారతి, అనిత, శశి తదితరులు పాల్గొ న్నారు.



# నిర్దేశించిన సమయానికే "క్లాప్"వాహనాలు పాయింట్ లో ఉండాలి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నిర్దేశించిన సమయానికే పాయింట్ ల వద్ద "క్లాప్" వాహనాలు ఉండాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-4, 36వ వార్డు పరిధిలో ఎవిఎన్ కాలేజ్ డౌన్, ఇసుక కొండ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ మసిపోగుల మేరీజోన్స్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్)లో భాగంగా నగరానికి కేటాయించిన చెత్త తరలించే వాహనాలను నిర్దేశించిన పాయింట్లలో సమయానికి చేరుకొని చెత్త తరలిస్తునారా అని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆరా తీశారు. చెత్త వాహనం యొక్క రూట్ మ్యాప్ కార్యదర్శుల వద్ద పూర్తి వివరాలతో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రూట్ మ్యాపు లో పాయింట్ ల వారిగా సమయం తెలిపే విధంగా చార్టు సచివాలయంలోను, వార్డు కార్యాలయంలోను, వాహన డ్రైవర్ వద్ద ఉండాలని ఆదేశించారు. రెండు, మూడు రోజులలో మరల వార్డు పర్యటనకు వస్తానని ఆ సమయంలో "క్లాప్" వాహనం యొక్క రూట్ మ్యాప్ పట్టిక వార్డులోను, సచివాలయంలో, సంబంధిత అధికారుల వద్ద, డ్రైవర్స్ వద్ద ఉండాలని ఆదేశించారు. ఎవిఎన్ కాలేజ్ డౌన్ లో ఉన్న డస్ట్ బిన్ పాడైనందున వార్డులో ఎన్ని డస్ట్ బిన్లు మరమ్మత్తులకు గురి అయ్యినవో వివరాలు తెలపాలని, వాటి అన్నింటికి మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోనికి తేవాలని అధికారులను ఆదేశించారు.

వార్డులో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని శానిటరి ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఇసుక కొండ సత్యనారాయణ స్వామి గుడి వద్ద ఘాట్ రోడ్ నిర్మాణం కొంతమేరకు మధ్యలో ఆగిపోయినందున వాటి వివరాలు తెలపాలని కార్పొరేటర్ ను, అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ మార్గం పూర్నా మార్కెట్ వరకు నిర్మించవలసి ఉన్నందున ఆ ప్రాంత వ్యాపారస్తులు కొంత మంది కోర్టులో పిల్ వేసినందున నిర్మాణం నిలిచిందని తెలపగా ఆ పిల్ ఏ విధంగా వేశారో క్లుప్తంగా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సర్వీస్ రిక్వెస్ట్ లు తక్కువగా వస్తున్నందున వాటిపై దృష్టి సారించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ బి.వి.రమణ, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, ఎసిపి వెంకటేశ్వర రావు, సహాయక ఇంజినీర్లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షలకు 65 ప్రత్యేక రైళ్లు.. తెలుగు రాష్ట్రాలకూ వెసులుబాటు

దిల్లీ: సాంకేతికేతర విభాగాల్లోని పోస్టుల కోసం రైల్వే నియామక సంస్థ (ఆర్ఆర్బీ) ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించే పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌలభ్యం కోసం 65 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఎక్కువ రైళ్లు మే 8న ఉంటాయి. ప్రత్యేక రైళ్ల రుసుమును విద్యార్థులు చెల్లించాలని, రాయితీలు ఉండవని అధికార వర్గాలు తెలిపాయి. కాకినాడ-కర్నూలు, కడప-రాజమహేంద్రవరం, కాకినాడ-మైసూరు, కర్నూలు-మైసూరు, నర్సాపురం-సికింద్రాబాద్, సికింద్రాబాద్-ఎర్నాకుళం, విజయవాడ-నాగర్సోల్, షాలీమార్-విజయవాడ, హటియా-విజయవాడ, నర్సాపురం-త్రివేండ్రం వంటి ప్రత్యేక రైళ్లు ఈ జాబితాలో ఉన్నాయి.

# విదేశీ వస్తువులకు బానిస కావొద్దు

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ



పుణె: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి కావొస్తున్న తరుణంలో ఇంకా విదేశీ వస్తువులను ఉపయోగించడం సరికాదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు. ఇకనైనా వాటికి బానిసవ్వడం తగ్గించుకోవాలని పిలుపు నిచ్చారు.

పుణెలోని జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన వ్యాపార సదస్సులో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'వోకల్ ఫర్ లోకల్' నినాదాన్ని నొక్కి చెప్పారు. "విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటం మనం తగ్గించుకోవాలి. ఎగుమతులకు కొత్త గమ్యాలను గుర్తిం చాలి. దీనిపై స్థానిక మార్కెట్లలో అవగాహన కల్పించాలి. ఈ రోజు దేశంలో ప్రతిభ,వాణిజ్యం,సాంకేతికతకు సాధ్యమైనంత ప్రోత్సాహం లభిస్తోంది. నిత్యం డజన్ల కొద్దీ స్టార్టప్‌లు నమోదవుతున్నాయి. వారానికో సంస్థ యూనికార్న్‌గా మారుతోంది. ఆత్మనిర్భరతే మన భవిష్యత్తుకు మార్గం, పరిష్కారం. ప్రభుత్వ సామర్థ్యానికి ప్రజల సహకారం తోడైతే మార్పు అనేది అనివార్యం" మోదీ చెప్పుకొచ్చారు. ఇప్పుడు యావత్ ప్రపంచం భారత్‌వైపు ఆశతో, నమ్మకంతో చూస్తోందని, ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రపంచ శాంతి, శ్రేయస్సు, ప్రపంచం ఎదుర్కొంటోన్న సవాళ్లకు పరిష్కారాల కోసం భారత్ చేపడుతోన్న కార్యక్రమాలను అన్ని దేశాలు ఆమోదిస్తున్నాయన్నారు.

# అత్యాచార ఘటనలు ఆగకపోతే హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి

## జనసేన అధినేత పవన్ కల్యాణ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా జరుగుతున్న అత్యాచార ఘటనలను నియంత్రించడంలో పాలకులు విఫలమయ్యారని ఇక పోలీసు ఉన్నతాధి కారులే వాటిని కట్టడి చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగు తుండటం అత్యంత దురదృష్టకరమన్నారు. పసివా ళ్లపైనా, గర్భిణులపై, మానసిక పరిణతిలేని వారిపై, విద్యార్థినులపై, యువతులపై వరుసగా అత్యాచారాలు జరగటం ఆవేదన కలిగిస్తోందని తెలిపారు. ఇది చాలా తీవ్రమైన విషయమని అత్యాచార ఘటనలు ఆగకపోతే హైకోర్టు సుమోటోగా తీసుకుని, మహిళల రక్షణకై ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

"వైకాపా ప్రభుత్వం ఎలాగూ ఆడబిడ్డలను కాపాడలేదు. తమ బిడ్డలను మృగాళ్ల బారినపడకుండా తల్లిదండ్రులే కంటికిరెప్పలా కాపాడుకోవాలి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటన గురించి ఎంతో బాధపడ్డాను. మహిళలకు రక్షణ కల్పించి వారు ధైర్యంగా తిరిగే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వాన్ని మేం నిందించడం లేదు.. సూచన మాత్రమే చేస్తున్నాం. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచాలని చట్టం చెబుతున్నా.. పాలకులు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. బాధ్యత గల హోదాల్లో ఉన్నవారే తల్లిదండ్రుల పెంపకాన్ని తప్పుబట్టేలా మాట్లాడటం సరికాదు. ప్రస్తుతం పాలకులను విశ్వసించేలా పరిస్థితులు లేవు. అందుకే బాధ్యత కలిగిన పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అత్యాచారాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. అసలు ఇలాంటి సంఘటనలు ఎందుకు చోటు చేసుకొంటున్నాయి, ఎలా కట్టడి చేయాలనే అంశంపై ముఖ్యమంత్రి జగన్ సమీక్ష చేయకపోవడం దురదృష్టకరం" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి

# కన్నుమూత



హైదరాబాద్ : మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (73) కన్నుమూశారు. బొజ్జల గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. ఆయన తెదేపా అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితులు. బొజ్జల శ్రీకాళహస్తి నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఏపీలో అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఊరందూరు గ్రామంలో 1949, ఏప్రిల్ 15న బొజ్జల జన్మించారు. తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డిగ్రీ పూర్తి చేశారు. శ్రీకాళహస్తి నుంచి 1989లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. తర్వాత 1994, 1999, 2009, 2014లో వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. శాస్త్ర సాంకేతిక, రహదారులు, భవనాల శాఖతో సహా వివిధ శాఖలకు బొజ్జల మంత్రిగా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. 2014 ఎన్నికల్లో శ్రీకాళహస్తి నుంచి గెలుపొందిన బొజ్జల 2014-19 మధ్య కాలంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అలిపిరి బాంబు పేలుడు ఘటనలో చంద్రబాబుతో పాటు బొజ్జల కూడా ఉన్నారు. బొజ్జలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆప్తులుగా ఉండేవారు. కీలక సమయాల్లో పార్టీలో బొజ్జల, తుమ్మల, మండవ క్రియాశీలక పాత్ర పోషించారు. చిత్తూరు జిల్లా రాజకీయాల్లో బొజ్జల-గాలి ముద్దు కృష్ణమనాయుడిది మంచి జోడిగా చెప్పుకునేవారు. 2004-2014 మధ్య తెదేపా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బొజ్జల - గాలి ముద్దుకృష్ణమ నాయుడును చిత్తూరు బ్రదర్స్ అంటూ పార్టీ నేతలు ఆత్మీయంగా పలకరించేవారు.

# ఉక్రెయిన్ విషయంలో మాకు సలహాలు ఇవ్వొద్దు..

## డచ్ రాయబారికి భారత్ కౌంటర్

యునైటెడ్ నేషన్స్: ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం విషయంలో భారత్ అనుసరిస్తున్న తటస్థ వైఖరిని విమర్శిస్తూ నెదర్లాండ్స్ రాయబారి వ్యాఖ్యలు చేశారు. దీనికి భారత్ దీటుగా స్పందించింది. తామేం చేస్తున్నామో తమకు తెలుసని, తమకు ఎవరూ సలహాల ఇవ్వాల్సిన అవసరం లేదని ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి టీఎస్ తిరుమూర్తి డచ్ రాయబారికి గట్టిగా సమాధానమిచ్చారు. ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తోన్న దండయాత్రను వ్యతిరేకిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, సాధారణ సభలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. అయితే, ఈ తీర్మానాలపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంటూ తటస్థ వైఖరిని పాటిస్తోంది. ఈ నేపథ్యంలో పలు దేశాలు విమర్శలు చేస్తున్నాయి. ఇటీవల యూకేకు నెదర్లాండ్స్ రాయబారి కారెల్ వాన్ ఓస్టెరోమ్ దీనిపై స్పందిస్తూ.. "ఐక్యరాజ్యసమితి విధివిధానాలను మీరు (భారత్‌ను ఉద్దేశిస్తూ) గౌరవించాలి. జనరల్ అసెంబ్లీలో ఓటింగ్‌కు దూరంగా ఉండకూడదు" అంటూ ట్వీట్ చేశారు. ఉక్రెయిన్ వ్యవహారంపై ఐరాస భద్రతా మండలిలో బుధవారం జరిగిన సమావేశంలో తిరుమూర్తి ఈ ట్వీట్ గురించి ప్రస్తావిస్తూ డచ్ రాయబారికి గట్టి కౌంటర్ ఇచ్చారు.




భారత్‌కు ఎవరూ సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, తామేం చేస్తున్నామో తమకు పూర్తిగా అవగాహన ఉందని తిరుమూర్తి తెలిపారు. ఐరాస విధానాలు, అంతర్జాతీయ చట్టాలను తాము పాటిస్తామని, అదే సమయంలో అన్ని దేశాల సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతకు గౌరవమిస్తామని అన్నారు.

### యుద్ధంలో విజయం ఎవరికీ లేదు..

ఈ సందర్భంగా ఐరాసలో తిరుమూర్తి మాట్లాడుతూ.. "ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మొదలైన నాటి నుంచి హింసను ఆపాలని.. చర్చలు, దౌత్య సంబంధాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ రెండు దేశాలకు సూచిస్తూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. బుచాలో పౌరుల హత్యను భారత్ తీవ్రంగా ఖండించింది. దీనిపై అంతర్జాతీయ దర్యాప్తు జరపాలన్న అభ్యర్థనలను సమర్థించింది. ఉక్రెయిన్‌కు అండగా ఉండేందుకు ఆ దేశానికి అవసరమైన మానవతా సాయం కూడా అందించాం. భారత్ ఎప్పుడూ శాంతివైపే ఉంటుంది.

ఈ యుద్ధంలో ఎవరివైపు విజయం ఉండదని మేం భావిస్తున్నాం" అని చెప్పుకొచ్చారు.

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను ఖండిస్తూ మార్చి 2న ఐరాస సర్వప్రతినిధుల సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి అనుకూలంగా 141 దేశాలు ఓటేయ్యగా.. ఐదు దేశాలు వ్యతిరేకించాయి. భారత్ సహా 34 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

# గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున క్రీడా క్లబ్బుల ఏర్పాటు

## జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు స్కూళ్లు, కాలేజీలు, గ్రామాలలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో క్రీడా క్లబ్బుల ఏర్పాటు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా క్రీడా ప్రాధికారక సంస్థకు సంబంధించిపలు అంశాలపై సమీక్షా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి చాలా పెద్ద ఎత్తున క్రీడలను ప్రోత్సాహించేందుకు ఈ నెల 4వ తేది నుండి జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించామని క్రీడాకారులందరు వినియోగించుకోవాలని కోరారు. గ్రామ మరియు మండలాలలో ఏర్పాటు చేయబోవు క్రీడా క్లబ్బులకు సంబందించి పలు సూచనలు చేసారు. గ్రామ, మండల స్థాయిలో క్రీడా ప్రాధికారిక సంస్థలు ఏర్పాటు జరుగుతుందన్నారు. దీనివల్ల గ్రామ స్థాయిలో

క్రీడాకారులను మెరుగుపరచే అవకాశం ఉందన్నారు. అదే విదంగా లాసన్స్ బే బీచ్ పార్కులో ప్రతి పాధిత వాటర్ స్పోర్ట్స్ , అడ్వంచర్ స్పోర్ట్స్ అంశాలపై చర్చించారు. జూన్ నెలలో నిర్వహించుబోవు జాతీయ వాటర్ స్పోర్ట్స్ కు సంబందించి వేదిక ఎంపిక తీసుకోవలసిన జాగ్రత్తలపై లివిన్ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు,సి.ఇ.ఓ.(డి.ఎస్.ఎ,) ఎన్.సూర్యారావు, చీఫ్ కోచ్ , కె.విజయలక్ష్మి, డి.ఎం హెచ్.ఓ ., లివిన్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జొమాటో సీఈఓ దాతృత్వం.. ఆ పిల్లల చదువుకు రూ.700 కోట్ల విరాళం







దిల్లీ: ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో) వ్యవస్థాపకుడు, ఆ సంస్థ సీఈఓ దీపిందర్ గోయల్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ కంపెనీలో పనిచేసే డెలివరీ భాగస్వాముల పిల్లల చదువుల కోసం భారీ విరాళాన్ని ప్రకటించారు. ఇందుకోసం జొమాటో ఫ్యూచర్ ఫౌండేషన్ కు దాదాపు రూ.700కోట్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ల నుంచి ఈ మొత్తాన్ని విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కంపెనీ ఉద్యోగులకు పంపిన మెమోలో పేర్కొన్నారు.

జొమాటో పబ్లిక్ లిస్టింగ్‌లోకి వెళ్లడం కంటే ముందు దీపిందర్ గోయల్ పనితీరు ఆధారంగా ఇన్వెస్టర్లు, బోర్డు ఆయనకు కొన్ని (ఎంప్లాయిమెంట్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్) లను ఇచ్చాయి. వీటిల్లో కొన్నింటి గడువు తీరిపోవడంతో ఆ షేర్లను గోయల్ విక్రయించనున్నారు. గత నెల ఉన్న సగటు షేరు ధర ప్రకారం.. ఈ ESOPల విలువ దాదాపు 90 మిలియన్ డాలర్లుగా ఉంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.700కోట్లు.

ఈ షేర్ల విక్రయం ద్వారా వచ్చిన మొత్తాన్ని జొమాటో ఫ్యూచర్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇవ్వనున్నట్లు గోయల్ వెల్లడించారు. ఈ ఫౌండేషన్ ద్వారా సేకరించిన విరాళాలను జొమాటోలో పనిచేసే డెలివరీ భాగస్వాముల పిల్లల చదువుల కోసం ఉపయోగించనున్నారు. డెలివరీ పార్ట్‌నర్లు గరిష్ఠంగా ఇద్దరు పిల్లల చదువులకు ఈ సాయాన్ని పొందొచ్చు.

కంపెనీలో కనీసం ఐదేళ్లు పూర్తయిన డెలివరీ భాగస్వాముల పిల్లలకు ఏడాదికి రూ.50వేల వరకు సాయం చేయనున్నట్లు గోయల్ తెలిపారు. ఒకవేళ సదరు ఉద్యోగి కంపెనీలో 10ఏళ్లు పూర్తిచేసుకుంటే వారి పిల్లలకు రూ.లక్ష వరకు ఇవ్వనున్నారు. మహిళా డెలివరీ భాగస్వాములకు సర్వీసు నిబంధన ఇంతకంటే తక్కువేనని గోయల్ తెలిపారు. అంతేగాక, ఆడపిల్లలకు ప్రత్యేక పథకాలు, 12వ తరగతి పూర్తి చేసిన పిల్లలకు ప్రైజ్ మనీ కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పిల్లల ప్రతిభను బట్టి ఉన్నత చదువులకు స్కాలర్‌షిప్‌లు కూడా ఇస్తామని పేర్కొన్నారు. ఒకవేళ దురదృష్టవశాత్తూ డెలివరీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తూ ప్రమాదానికి గురైతే.. సర్వీసుతో సంబంధం లేకుండా వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటామని తెలిపారు.

# ఆదిశంకరులు అవతరించకపోతే దేశం అతలాకుతలమయ్యేది

- విశాఖ శారదాపీఠంలో శంకర జయంతి వేడుకలు
- మూడు రోజులపాటు సాగనున్న ఉత్సవాలు
- వైష్ణవులు, శైవుల మధ్య మళ్ళీ భేదాలు సృష్టిస్తున్నారు
- ఉన్మాదులను తిప్పి కొట్టాలంటే శంకర తత్వం విస్తృతం కావాలి
- శంకర జయంతిని జాతీయ దినోత్సవంగా ప్రకటించాలి
- ప్రతి ఇంటా ఆదిశంకరుని చిత్రపటం ఉండాలన్న స్వామీజీ

స్వరూపానందేంద్ర స్వామి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ శ్రీ శారదాపీఠంలో శంకర జయంతి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదిశంకరాచార్యుల వారి జన్మదిన మహోత్సవం సందర్భంగా శుక్రవారం విశేష పూజలు చేపట్టారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల చేతులమీదుగా అభిషేకం నిర్వహించారు. పీఠ ప్రాంగణంలో సామూహిక ఉపనయనాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులనుద్దేశించి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మాట్లాడారు. ఆదిశంకరచార్యుల వారి జీవిత విశేషాలను, భారతావనిలో హైందవ ధర్మానికి ఆయన అందించిన సేవలను వివరించారు. భారతావనిలో హైందవ ధర్మాన్ని నిలబెట్టిన ఘనత ఆదిశంకరునికే దక్కుతుందని, ఆయన అవతరించకపోతే దేశం అతలాకుతలమయ్యేదని స్పష్టం చేసారు. వేదాలు, శాస్త్రాలు, ఉపనయనాది సంస్కారములు కొనసాగుతున్నాయంటే ఆదిశంకరుల వారి భిక్షేనన్నారు. శైవులు, వైష్ణవులకు మధ్య భేదాలను పారద్రోలింది ఆయనేనని, శంకరులు ఏ వర్గానికో పరిమితం కాదని స్పష్టం చేసారు. కానీ, శైవులకు, వైష్ణవులకు మధ్య మళ్ళీ భేదాలు సృష్టించే ఉన్మాదులు తయారవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితుల్లో శంకర తత్వం విస్తృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. శంకర జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. ప్రతి ఇంటా భగవంతునితో సమానంగా శంకరాచార్యుల వారి చిత్రపటాన్ని ఉంచాలని పిలుపునిచ్చారు. పిల్లలు విద్యాలయాలకు వెళ్ళేముందు శంకరుని చిత్రపటానికి నమస్కరించాలని సూచించారు. దేశ వ్యాప్తంగా శంకర తత్వాన్ని ప్రచారం చేస్తున్న పీఠాల్లో విశాఖ శ్రీ శారదాపీఠం ముందుందన్నారు. శంకరులు రచించిన ప్రస్థాన త్రయ భాష్యాన్ని తెలుగులోకి అనువదించి, ఇతర భాషల్లోకి తర్జుమా చేస్తున్న ఏకైక పీఠం కూడా తమదేనన్నారు





రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి రోజా కి విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి. అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు, తదితరులు పాల్గొన్నారు.



చిలకలూరి పేట పట్టణం,తొమ్మిదో వార్డు, రజక కాలనీలో వేంచేసియున్న ఈశాన్య ప్రసన్నాంజనేయస్వామి వారి 6 వ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని.

## జగనన్న స్మార్ట్ టౌన్ షిఫ్

# లే-ఔట్లను పరిశీలన

- జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మధ్యతరగతి ఆదాయ వర్గ ప్రజల సొంతఇంటి కలలను సహకారం చేసేందుకు ప్రభుత్వం తలపెట్టిన జగనన్న స్మార్ట్ టౌన్ షిఫ్ పథకం సాకారం చేసే దిశగా లే ఔట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ మారికవలస, గంభీరం గెడ్డ ప్రాంతాలలో జగనన్న స్మార్ట్ టౌన్ షిఫ్ లే ఔట్లను పరిశీలించారు. అనంతరం విజయనగరం జిల్లా సారికగ్రామం లో గల డి-ఫారం పట్టా భూములను విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తో కలసి పరిశీలించారు.

# ఔషధ రంగంలో క్వాలిటి మేనేజ్‌మెంట్ కీలకం

## గీతంలో ఫైజర్ సంస్థ నిపుణుల వెల్లడి



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ఔషధ పరిశ్రమ రంగంలో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ముఖ్యంగా అన్ని విభాగాలలోను నాణ్యత నిర్వహణ కీలకంగా మారిందని ప్రముఖ ఔషధ పరిశ్రమ ఫైజర్ క్వాలిటి సిస్టమ్ విభాగం అధిపతి డాక్టర్ రచన కుమ్రియా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె క్వాలిటి మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే అంశం పై ప్రసంగించారు. ఔషధ పరిశ్రమలలో ఔషధాల తయారీ విభాగం, నాణ్యతా పరీక్షలు, పంపిణీ విధానం, పర్యవేక్షణలలో పిక్యూఎస్ (ఫార్మస్యూటికల్ క్వాలిటి సిస్టమ్స్) ముఖ్యమైనదని డాక్టర్ రచన కుమ్రియా వెల్లడించారు. ఔషధ పరిశ్రమలలో విధిగా పిక్యూఎస్ విధానాన్ని అమలు చేయాలని నియంత్రణ సంస్థలు సూచిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో ఔషధాలను అందించాలన్నా, ఉత్పత్తులలో నాణ్యతా లోపాలను గుర్తించాలన్నా పిక్యూఎస్ విధానం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి.రామారావు అధ్యక్షత వహించి ఔషధ పరిశ్రమలో నాణ్యతా ప్రమాణాలకు ఎంతో ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్, సీనియర్ ప్రొఫెసర్‌లు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న లోకేష్

- జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల కోసం రూ 10 వేల కోట్లకు పైగా ఖర్చు
- ప్రజారోగ్యంపై సీఎం ముందుచూపును ప్రశంసించి వైద్యరంగ నిపుణులు
- జాబ్ మేళాలలో 50 వేల మందికి పైగా ఉద్యోగాలు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నారా లోకేష్ (పప్పు నాయుడు) విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నాడని, వైసీపీ నేతల పిల్లల కోసం టెన్త్ ప్రశ్నాపత్రాలు లీక్ చేశారంటూ అర్థం లేని ఆరోపణలు చేస్తున్నాడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి మండిపడ్డారు. అయితే తేదేపా నేతకు చెందిన నారాయణ స్కూల్ నుంచి ప్రశ్నాపత్రాలు ఎలా బయటకు వచ్చాయో లోకేష్ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. పరీక్షలు వద్దంటూ, స్కూల్స్ మూసేయాలంటూ అర్థం లేని డిమాండ్లతో అవకాశం వచ్చినప్పుడల్లా విద్యార్థుల జీవితాలతో లోకేష్ చెలగాటం ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేద విద్యార్థుల చదువులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ అనేక పథకాలు అమలు చేస్తోందని, కేవలం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల కోసమే రూ.10 వేల కోట్లకు పైగా ఖర్చు చేసిందని అన్నారు..

ప్రజారోగ్యం పట్ల సీఎం జగన్ దూరదృష్టిపై వైద్య రంగ ప్రముఖుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని, దేశంలో క్యాన్సర్ చికిత్స ప్రాముఖ్యతను గుర్తించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, క్యాన్సర్ బాధితుల సంరక్షణ, చికిత్సపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దూరదృష్టి అభినందనీయమని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ప్రశంసించారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 3 సమగ్ర క్యాన్సర్ ఆసుపత్రుల నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారని తెలిపారు.

తిరుపతి, విశాఖ నగరాల్లో జరిగిన జాబ్ మేళాల్లో అంచనాలకు మించి 30,473 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, నేడు, రేపు గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో జరగనున్న జాబ్ మేళాలో కల్పించనున్న 26,289 ఉద్యోగాలతో మొత్తం 50 వేల మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి జాబ్ మేళాలు మరిన్ని నిర్వహిస్తామని, నిరుద్యోగులు అధైర్యపడ వద్దని కోరారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com